క్లుప్తంగా

అన్నసమారాధన



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

వేపాడ: నూకాలమ్మ పండగ సందర్భంగా వేపాడలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. వేపాడ,వల్లంపూడి గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

జామి: మండలంలోని జాగరం గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజలు, ప్రయాణికులు, పాదచారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు.సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

బ్యాడ్మింటన్ పోటీలు



విజేతలతో చీఫ్‌కోచ్ శ్రీరాములు

శృంగవరపుకోట: ఉగాది పండగ సందర్భంగా పట్టణంలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్, ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీల సౌజన్యంతో సీనియర్స్, జూనియర్స్ సింగిల్స్ విభాగాల్లో బ్యాడింటన్ పోటీలు మంగళవారం నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో జె.కుషాల్ విజేతగా నిలిచాడు. ద్వితీయ స్థానాన్ని అఖిల్ దక్కించుకున్నాడు. సీనియర్స్ విభాగంలో బి.హారిక, ఎం.జాన్సన్, ఎం.పూర్ణ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారని చీఫ్‌కోచ్ పి.శ్రీరాములు తెలిపారు. క్రీడకారులకు కోచ్ అస్లాం, తల్లిదండ్రులు ఎం.సత్యం బహుమతులు ప్రధానం చేశారు.

నేత్ర వైద్యశిబిరం రేపు

గజపతినగరం: మండల కేంద్రంలోని పురిటిపెంట లయన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఈనెల 11వ తేదీన సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు ఆ ఫౌండేషన్ కార్యదర్శి రేవంత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయనగరం వెంకటరామ ఆస్పత్రి వైద్యుడు చిట్టి రమణారావు సహకారంతో ఈశిబిరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నేత్ర సమస్యలు ఉన్న గజపతినగరంతో పాటు చుట్టు పక్క గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా ఆంజనేయస్వామి తీర్థం



పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

జామి: స్థానిక దొండపర్తి జంక్షన్ వద్ద ఆంజనేయస్వామి తీర్థం మంగళవారం ఘనంగా నిర్వహించారు.వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం చేశారు. తీర్థం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు పందిరి రాట



సంతపేట రామాలయం వద్ద పందిరి రాట వేస్తున్న గ్రామస్తులు

లక్కవపుకోట: మండలంలోని లక్కవరపుకోట, సంతపేట గ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాలకు వేదపండితులు ఎ.శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో మంగళవా రం పందిరి రాట వేశారు. శ్రీరామనవమి వరకు రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు. అలాగే నవమి రోజున సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు.

ప్రగతి పరుగులు.. సంక్షేమ వెలుగులు



కంటకాపల్లిలో గ్రామ సచివాలయం,ఆర్బీకే, వెల్‌నెస్ కేంద్రాల భవనాల సముదాయం

- అభివృద్ధి పథంలో కంటకాపల్లి సచివాలయ పరిధి గ్రామాలు
- రూ.2.69 కోట్లతో అభివృద్ధి పనులు
- పథకాల రూపంలో ప్రజలకు డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ) విధానంలో చేకూరిన లబ్ధి రూ.13.29 కోట్లు
- పథకాల ద్వారా నాన్ డీబీటీ(పరోక్ష) విధానంలో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.5.44 కోట్లు

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి సచివాలయం పరిధి గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటకాపల్లి, కొత్తూరు, కొత్తసుంకరపాలెం,సాంబయ్యపాలెం గ్రామాలను కలిపి కంటకాపల్లి కేంద్రంగా సచివాలయం ఏర్పాటు చేశారు. గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ప్రజలు సమస్యలతో సతమ య్యేవారు.వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామాల రూపురేఖలు మారాయని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.అభివృద్ధితో పాటు పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లలో వివిధ పథకాల రూపంలో ఈ సచివాలయం పరిధిలోని ప్రజల ఖాతాల్లో ప్రభుత్వం రూ. 13,29,40,574 నగదును జమచేసింది. పథకాల ద్వారా పరోక్షంగా సచివాలయ పరిధి ప్రజలపై ప్రభుత్వం రూ.5,44, 02,100 ఖర్చు చేసింది. మన బడి నాడు–నేడు పథకంలో భాగంగా కోటి రూపాయలతో కంటకాపల్లి హైస్కూల్, కొత్తూరు ప్రాథమిక, కొత్త సుంకరపాలెం ప్రాథమిక పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. కంటకాపల్లిలో రూ.79,70,000తో ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాలను నిర్మించారు. సచివాలయం పరిధిలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, రూ.40 లక్షలతో ఇతర అభివృద్ధి పనులు చేపట్టారు. కొత్తూరు గ్రామంలో జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేసి సచివాలయం పరిధిలో 100 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు మంజూరు చేశారు. ఇళ్ల పథకం కోసం రూ.1.27 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. అలాగే జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.30 లక్షలతో కొత్తసుంకరపాలెం గ్రామంలో 20 వేల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంకు నిర్మించి, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు.



నాడు -నేడులో భాగంగా అభివృద్ధి చెందిన కొత్తూరు ప్రాథమిక పాఠశాల

పథకాల రూపంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ ఇలా...

పథకం	లబ్ధిదారులు	నగదు వివరాలు
జగనన్న అమ్మఒడి	311	రూ.1,43,62,787
విద్యా దీవెన	217	రూ.35,40,099
వసతి దీవెన	265	రూ.81,01,361
వైఎస్సార్ రైతు భరోసా	270	రూ.1,24,08,300
ఉచిత పంటల బీమా	49	రూ.42,502
సున్నా వడ్డీ పంట రుణాలు	59	రూ.1,44,596
పెన్షన్ కానుక	447	రూ.4,26,35,500
చేయూత	272	రూ.1,30,87,500
ఆసరా	626	రూ.1,36,87,053
డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీ	730	రూ.10,91,127
కాపు నేస్తం		రూ 45,000
ఈబీసీ నేస్తం	5	రూ 1,50,000
ఆరోగ్యశ్రీ	157	రూ.63,16,263
ఆరోగ్య ఆసరా	82	రూ.6,19,725
హౌసింగ్	100	రూ.1,27,78,583
బీమా	8	రూ.9,20,000
వాహనమిత్ర	48	రూ.14,70,000
చేదోడు	25	రూ 6,40,000
రైస్ కార్డు ఉన్నవారికి కోవిడ్ సహాయం	757	రూ.7,57,000
జగనన్న తోడు (వడ్డీ)	49	రూ.25,481



కొత్తూరు సమీపంలోని జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు



కంటకాపల్లిలో నూతనంగా నిర్మించిన సీసీ కాలువ



కొత్తూరులో నిర్మించిన సిమెంట్ రోడ్డు



కొత్తసుంకరపాలెంలో నిర్మించిన వాటర్ ట్యాంకు

సొంతింటి కల సాకారం



జగనన్న పాలనలో సొంతింటి కళ సాకారమైంది. ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు మంజూరు చేశారు. ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఇంటి నిర్మాణం పూర్తి చేశాం. ఇప్పుడు సొంతింటిలో హాయిగా ఉంటున్నాం.

– బెల్లపు రమణమ్మ, కొత్తూరు గ్రామం.

గర్వంగా ఉంది...



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధిబాటలో పయనిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులుగా ఉన్న తమకు ఇది గర్వంగా ఉంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చే వరకు మాకు పంచాయతీ భవనం కూడా లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకే ప్రాంగణంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాలను నిర్మించుకోగలిగాం. గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు, కల్వర్టులను నిర్మించాం. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించాం. ప్రజాప్రతినిధులుగా ఇంతకంటే మాకు ఇంకేం కావాలి.

– మదినా లక్ష్మి, కంటకాపల్లి సర్పంచ్

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి



వేపాడ: ఆతవ గ్రామంలో ప్రచారం చేస్తున్న మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు



బొండపల్లి: చందకపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లక్కవరపుకోట: తామరాపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

బొండపల్లి: పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని మాజీ ఎంపీపీ బండారు బంగారం కోరారు. చందకపేట గ్రామంలో నాయకులతో కలిసి మంగళవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు పేదల ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ఆయన పాలన సాగించారని చెప్పారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స అప్పలనరసయ్యను, విజయనగరం ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలి పించాలని ప్రజలను కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. బొండపల్లి సర్పంచ్ బొండపల్లి ఈశ్వరరావు, ఎంపీటీసీ బండారు శ్రీను, ఉప సర్పంచ్ కోళ్ల వెంకటరమణ, నాయకులు జి.సత్యనారాయణ, గోవింద పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మేలు చేశాం..

లక్కవరపుకోట:వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ పథకాల ద్వారా మేలు జరిగిందని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. తామరాపల్లిలో నాయకులతో కలిసి మంగళవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడుబండి శ్రీనివాసరావును, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరారు. నా యకులు గురి వెంకటరమణ, లగుడు ఎర్నాయుడు, కండిపల్లి ఈశ్వరరావు, బి.అప్పలపాత్రుడు పాల్గొ న్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

వేపాడ: సంక్షేమ సారథి, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచినరామునాయుడు,జెడ్పీటీసీ ఎస్.అప్పారావు అన్నారు.మంగళవారం రాత్రి ఆతవ గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎస్.కోట ఎమ్మెల్యేగా శ్రీనివాసరావును, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ అడ పా ఈశ్వరరావు, స్థానిక సర్పంచ్ వేమననా యు డు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీ రాజీవ్, నాయకులు టి.వి. రమణ, రామునాయుడు, కండిపల్లి పెదనాయుడు, ఈశ్వరరావు, సింహాచలంనాయుడు, నాగరాజు, ఎస్.ఎస్.ఎస్.నాయుడు, దండు సత్తిబాబు, నౌడు శ్రీను, నాగరాజు, సన్నిబాబు, పాల్గొన్నారు.

రాజరాజేశ్వరికి ప్రత్యేక పూజలు

బొండపల్లి: ఉగాది పర్వదినం సందర్భంగా దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో అర్చకులు ధూసి శ్రీదర్ శర్మ ఆధ్వ ర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. అర్చకులు అమ్మవారిని పంచదార చిలుకలుతో అలంకరించారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

వంగపల్లిపేటలో జాతర రేపు

చీపురుపల్లి రూరల్: చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి వంగపల్లిపేట గ్రామంలో సత్యవతమ్మ పేరంటాల జాతర గురువారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెంపడాపు సత్యమమ్మ, సన్యాసినాయుడు, కృష్ణ మంగళవారం తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి పూజలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్న సమారాధనకు ఏర్పాట్లు చేశామని చెప్పారు.

వేంకటేశ్వరస్వామికి స్నపన తిరుమంజనం



వేపాడ: వేంకటేశ్వరస్వామి స్నపన తిరుమంజనం పూజల్లో పాల్గొన్న భక్తులు

వేపాడ: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్నపన తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాపర్తి చిరంజీవి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత, సుగంధ ద్రవ్యాల అభిషేకం, నక్షత్రహారతి, పట్టు వస్త్రాలంకరణ, కర్పూర హారతి ,అష్టోత్తర శతనామాల పూజలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దత్తిలో..

దత్తిరాజేరు: దత్తి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు హరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అర్చకులు ఉగాది పచ్చడి పంచిపెట్టారు.



జామి: భీమసింగిలో పూజలు అందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

భీమసింగిలో..

జామి: ఉగాది పండగ సందర్భంగా భీమసింగి సుగర్‌ఫ్యాక్టరీ వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో మంగళ వా రం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో, కుమరాం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

● ఊరూరా ఉగాది వేడుకలు



వేపాడ: బల్లంకిలో పంచాంగం వింటున్న గ్రామస్తులు



మెరకముడిదాం: మండల కేంద్రంలోని రామాలయంలో పంచాంగ పఠనం చేస్తున్న రాంబాబుశాస్త్రి

తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో మంగళవారం ఊరూరా వైభవంగా నిర్వహించారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుకుంటూ ఆలయాల్లో ప్రజలు పూజలు చేశారు. ఉగాది పచ్చడి , పిండి వంటలను తయారు చేసుకుని ఇంటిల్లపాది ఆరగించారు. గ్రామాల్లోని రామాలయాలు, రచ్చబండల వద్ద పురోహితులు పంచాంగ పఠనం చేశారు. పంచాంగకర్తలు రాశి ఫలాలను వివరించారు. పలు గ్రామాల్లో రైతులు ఏరువాక కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



గంట్యాడ: పెదవేమలిలో పంచాంగం చెబుతున్న పురోహితుడు



బొండపల్లి: బి.రాజేరులో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎంపీపీ చలంనాయుడు,గ్రామస్తులు



బొండపల్లి: అంబటివలసలో పంచాంగ పఠనాన్ని వింటున్న గ్రామస్తులు



గజపతినగరం రూరల్: ముచ్చర్లలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



వేపాడ: నీలకంఠరాజపురంలో పంచాంగం చెబుతున్న పురోహితులు సాయిశర్మ



లక్కవరపుకోట: లచ్చింపేటలో పంచాగ శ్రవణం

ఎన్నికల నిబంధనలపై అవగాహన

మెరకముడిదాం: ఎన్నికల నిబంధనలపై మండలంలోని గోపన్నవలస గ్రామస్తులకు బుధరా యవలస ఎస్ఐ బి.లోకేశ్వరరావు మంగళవారం రాత్రి అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహక రించాలని కోరారు. గొడవలు సృష్టించే వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లోకేశ్వరరావు